క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని మిర్చి కంపౌండ్‌కు చెందిన నవీన్‌కుమార్ అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం తన క్యాంపు కార్యాలయంలో రూ.1.50లక్షల ఎల్‌వోసీ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నవీన్‌కుమార్ అనారోగ్యం విషయమై కుటుంబీకులు తనను సంప్రదించారని, తాను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా సిఫార్సు చేశానని తెలిపారు. లేఖకు స్పందించిన అధికారులు రూ.1.50లక్షల ఎల్‌వోసీ కాపీని పంపించారన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రికి నివాళి



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో గురువారం మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం



డిచ్‌పల్లి: ప్రతి ఒక్కరూ దంత సంరక్షణపై శ్రద్ధ చూపాలని దంతవైద్యుడు శీనూ నాయక్ సూచించారు. గురువారం మండలంలోని మెంట్రాజ్‌పల్లి ఉన్నత పాఠశాలలో శీనూనాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. 75మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, పేస్టులు, బ్రష్‌లు అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



సిరికొండ: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సిరికొండ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం మండలంలోని నెలకొన్న వివిధ సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండలాధ్యక్షుడు బాకారం రవి, సాయన్న, భాస్క ర్ రెడ్డి,నరేష్, చందర్ నాయక్,రమేష్ ఉన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు ఆహ్వానం

సిరికొండ: మండలంలోని శ్రీలొంక రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు గురువారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాను కలిశారు. ఆలయ క్షేత్రాన్ని దర్శించాలని ఆహ్వానించారు. నక్క రాజేశ్వర్, తాళ్ల శ్రీనివాస్, మారుతి, సతీష్, నవీన్, సురేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓబన్న జయంతి



తెయూ(డిచ్‌పల్లి): స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని తెలంగాణ యూనివర్సిటీలో గురువారం నిర్వహించారు. భారతీయ ఛత్రపతి పూలే జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించిన ఓబన్న స్ఫూర్తిగా ముందుకు సాగాలన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ అర్బన్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) క్యాలెండర్‌ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరశి కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, రామకృష్ణారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ: జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్‌రాజ్, కృష్ణమూర్తి, రాజన్న, బసవయ్య, గోపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, హన్మాండ్లు, చిన్న గంగారాం పండరి, దత్తు, నాయక్, వెంకటేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



బడుల్లో సంక్రాంతి సంబురాలు



మాధవనగర్‌లోని రెయిన్‌బో పాఠశాలలో సంక్రాంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



నగరంలోని సేయింట్ జేవియర్స్ పాఠశాలలో..



నగరంలోని ఒలింపియాడ్ పాఠశాలలో..



ధర్పల్లి లిటిల్ హార్ట్స్ పాఠశాలలో..



వాసవి స్పేస్ పాఠశాలలో..



మిట్టాపల్లి పాఠశాలలో విద్యార్థులకు పతంగులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



నగరంలోని ఫ్యూచర్ లైన్ స్కూల్‌లో..

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెండె శ్రుతిక, పురం మణితేజ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సుశీల్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 18 వరకు ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల క్రీడామైదానంలో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అండర్ –14 బాల, బాలికల టోర్నమెంట్‌లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సొప్పరి వినోద్, హెచ్‌ఎం సుశీల్‌కుమార్, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాఘవేందర్, బాలరాజ్, శ్రీధరాచార్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగమోహన్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఖలీల్‌వాడి: నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద గల శివాజీ విగ్రహానికి కొందరు అన్యమత స్టిక్కర్లు అతికించడంతో హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్టిక్కర్లు అతికించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన శ్రీకాంత్, ధాత్రిక రమేష్, బినయ్, రణధీర్, బాబు, సైలేష్, సుధాకర్, మనిందర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



సిరికొండ: విద్యార్థులు సాంకేతికతను ఉపయోగించుకొని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచారు. వారిని గురువారం ఆయన అభినందించారు. విద్యార్థులు సేకరించిన తపాలా స్టాంపులను, వాటి ప్రాముఖ్యతను తెలుపుతూ రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపిక అందించి ప్రశంసించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా పనులు

- శంకర్‌భవన్ పాఠశాలలో వసతుల కల్పనకు నిధులు మంజూరు
- పనులు పూర్తవకుండానే కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపులు



పాఠశాలలో ధ్వంసమైన మూత్రశాల

నిజామాబాద్ అర్బన్: నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా మారాయి. బడిలో వసతుల కల్పనకు నిధులు మంజూరైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. మరోవైపు పనులు పూర్తవకుండానే సదరు కాంట్రాక్టర్ పూర్తి చెల్లింపులు చేసినట్లు సమాచారం. వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్న శంకర్ భవన్ పాఠశాలను గత కలెక్టర్ నారాయణరెడ్డి దత్తత తీసుకున్నారు. బడిలో చేపట్టాల్సిన పనులను గుర్తించారు. అనంతరం మొదట మూత్రశాలల నిర్మాణానికి ఆయన రూ.ఐదు లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో మూత్రశాలలు నిర్మించారు. అనంతరం ఇతర వసతుల కోసం మరో రూ.ఐదు లక్షలు మంజూరు చేశారు.

మన బస్తీ– మన బడికి ఎంపిక

కలెక్టర్ మంజూరు చేసిన నిధులతో పనులు జరుగుతుండగానే ఈ పాఠశాలను మన ఊరు – మన బస్తీ పథకం కింద ఎంపిక చేశారు. దీనిలో భాగంగా మంజూరైన నిధులతో మధ్యాహ్న భోజనం షెడ్డు నిర్మాణం, అదనపు గదుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే ఏడాదిగా ఆయా పనులు సాగుతూనే ఉన్నాయి. మధ్యాహ్న భోజన షెడ్డు నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రాగా మిగతా పనులు కొనసాగుతున్నాయి.

మూత్రశాలలు ధ్వంసం

కలెక్టర్ మంజూరు చేసిన నిధులతో బడిలో నిర్మించిన మూత్రశాలలు, మరుగుదొడ్లను ఇంకా అందుబాటులోకి తీసుకురాలేదు. అంతలోనే గుర్తు తెలియని వ్యక్తులు మూత్రశాలలను ధ్వంసం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ పని చేసినట్లు పాఠశాల నిర్వాహకులు తెలుపుతున్నారు. కొందరు అధికారుల ఉదాసీనత వైఖరి వల్ల ఇలా జరిగిందని పేర్కొంటున్నారు. కానీ పాఠశాలలో అభివృద్ధి పనులు ధ్వంసం కావడంపై సంబంధిత పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో స్పందించడం లేదు. మరోవైపు కాంట్రాక్టరుకు నిధులు మాత్రం మంజూరు చేశారు. మూత్రశాలలు ధ్వంసంపై పోలీస్ కేసు నమోదు చేయాల్సి ఉండగా ఎవరు స్పందించలేదు. గతంలో కూడా పాఠశాల నుంచి ఫర్నిచర్ చోరీ అయింది. రికార్డులు, ఫైళ్లు మాయమయ్యాయి. ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతూనే ఉన్నాయి. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు నిధులు మంజూరు కాగా పనులు పూర్తి కాకుండానే కాంట్రాక్టర్‌కు రూ.రెండు లక్షల నిధులు అప్పగించినట్లు తెలిసింది. అలాగే వివిధ గదులకు మరమ్మతు పనులు కూడా పూర్తిగా కాకుండానే నిధులు మంజూరు చేయించుకున్నట్లు తెలిసింది.

చర్యలు తీసుకుంటాం

శంకర్‌భవన్ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తాం. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మూత్రశాలలను ధ్వంసం చేశారు. వీటిపై ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. పాఠశాల హెచ్‌ఎంతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటాం.

– రామారావు, ఎంఈవో

రాష్ట్రస్థాయికి హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

పెర్కిట్: రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, కోశాధికారి గటాడి రాజేశ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల టోర్నమెంట్‌కు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఆసిఫాబాద్‌లో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. గంగామోహన్ చక్రు, సదమస్తుల రమణ, సునీత, మాధురి, రజిత, సురేశ్, శ్రీనివాస్, అనూష పాల్గొన్నారు.

బేటీ బచావో - బేటీ పడావోపై శిక్షణ



నవీపేట : ఆడబిడ్డల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంపై మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో గురువారం శిక్షణ ఏర్పాటు చేశా రు. ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత, మహిళా సాధికా రత జిల్లా కో ఆర్డినేటర్ స్వప్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లకు, ఐకేపీ సిబ్బందికి శిక్షణ ఇచ్చి పలు సూచనలు చేశారు. పథకంపై మారుమూల గ్రామా ల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ రాంబాబు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీప్రియ, సునీత మాట్లాడుతూ.. ఆడ పిల్లలను నిర్లక్ష్యం చేయొద్దని తల్లిదండ్రులకు సూచించారు. వరలక్ష్మి, స్వర్ణలత, ఏపీఎం అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి



మోపాల్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని డాక్టర్ ప్రద్యుమ్నా అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో గురువారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. రాజ్‌కుమార్ సుబేదార్, ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, చిట్టిమిల్ల హరిప్రసాద్, దారం గంగాధర్, చందా జగన్ మోహన్, మద్ది గంగాధర్, సుజాత రెడ్డి, పుష్పవతి, జయదేవ్, మయూర్ పాల్గొన్నారు.

మోపాల్: స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని మోపాల్ ఉపసర్పంచ్, బీజేపీ మండలాధ్యక్షుడు ద్యాప రవి అన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు ర్పించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు విద్యార్థులకు గాలిపటాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు రెంజర్ల నరేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజు, యోగా టీచర్ చిన్నయ్య, ఉపాధ్యాయులు గోవింద్, కృష్ణవేణి, చంద్రకళ, జమునారాణి, పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సరస్వతినగర్‌లో గల శబ్ద తరంగిణి సంస్థ కార్యాలయంలో వివేకానంద జయంతి నిర్వహించారు. గురువారెడ్డి, సంస్థ అధ్యక్షుడు సేర్ల దయానంద్, బొడ్డు దయానంద్, ప్రకాశ్‌గౌడ్, ప్రవీన్, డి భాస్కర్, రాసమల్ల గంగాధర్ పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో గురువారం వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్‌కాంత్ రావు తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రామకృష్ణ మఠం ఇన్‌చార్జి సాయిప్రసాద్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ వి శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

రామకృష్ణ విద్యానికేతన్‌లో..

శివాజీనగర్ శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి హెచ్‌ఎం శ్రీనివాస్‌చారి బహుమతులు అందజేశారు.



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సమితి కార్యాలయంలో..

యువజన క్రీడా దినోత్సవాలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారం గాపూర్ బీఈబీ కాలేజీలో శుక్రవారం నుంచి నిర్వహించే జాతీయ యువజన క్రీడా దినోత్సవాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ సాయిలు, ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ కోరారు. గురువారం పాఠశాలలో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు కరుణాకర్, వన్నెల్ దాస్ శ్రీనివాస్, సువర్చల, పోలవల్లి శ్రీకాంత్, లింగమూర్తి, నరేందర్, గణేష్, నవీన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యాపకులు

దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి/డిచ్‌పల్లి: ధర్పల్లి, డిచ్‌పల్లి మోడల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు రాజేందర్ సాహెబ్, గణేశ్‌కుమార్ వేర్వేరు ప్రకటనలోతెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22వ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుం జనరల్ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు రూ.125 అని వివరించారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,650	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	58,668		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గుంటూరు కారం (తెలుగు) 9.15, 12.30, 3.45, 7.00, 10.15
స్క్రీన్-2	హనుమాన్(తెలుగు) 12.15, 6.45, 10.00 - మేరీ క్రిస్మస్ (హిందీ) 3.30
స్క్రీన్-3	గుంటూరు కారం (తెలుగు) 7.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుంటూరుకారం(తెలుగు)6.00, 9.20, 12.40, 4.00 7.20, 10.40
స్క్రీన్-2	గుంటూరు కారం(తెలుగు) 6.20 9.40 1.00 4.20 7.40 11.00
స్క్రీన్-3	గుంటూరు కారం(తెలుగు) 9.00, 12.20 -సలార్(తెలుగు) 6.45
స్క్రీన్-4	హనుమాన్(తెలుగు) 9.00,12.20, 3.40,7.00, 10.20
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	గుంటూరు కారం(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	గుంటూరు కారం(తెలుగు)

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899